# నమస్తే ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 32 | పేజీలు: 5 | వెల: రూ.4/- | బుధవారం 24 సెప్టెంబర్ 2025 | ఎడిటర్: ఎం.వనితా రెడ్డి


## జిఎస్టీ అమలను పర్యవేక్షిస్తున్నాం

### అమలు చేయని వారి వివరాలు ఆరా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం)

జీఎస్‌టీ- సంస్కరణలు అమల్లోకి రావడంతో నిత్యావసరాల నుంచి కార్ల వరకు పన్నుల భారం తగ్గి, కొనుగోలుదార్లకు భారీగా సొమ్ము ఆదా కానుంది. జీఎస్టీ 2.0 అమల్లోకి వచ్చినప్పటికీ కొన్ని ఈ-కామర్స్ వేదికలు ఆ ప్రయోజనాలను బదిలీ చేయడం లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయి. వీటిపై కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పందించాయి. ఈ ఫిర్యాదులపై ఆరా తీస్తున్నట్లు- వెల్లడించాయి. ధరల మార్పును పర్యవేక్షిస్తున్నట్లు వెల్డించింది. ఈ ఫిర్యాదులపై ఇప్పుడే స్పందించలేం. సెప్టెంబర్ 30లోగా క్షేత్రస్థాయిలో జీఎస్టీ అమలుపై నివేదిక అందనుందని పేర్కొన్నాయి. జీఎస్టీ 2.0 సోమవారం నుంచి అమల్లోకి వచ్చింది.



జలమండలి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సబితా రెడ్డి

## మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ప్రజలకు మంచినీటి సరఫరా అందించండి

### ఎమ్మెల్యే సబితా రెడ్డి

**జలమండలి అధికారులతో సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

మహేశ్వరం, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం) మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 35 డివిజన్ లలో తాగునీటి సరఫరా పై ఆరా తీశారు సమస్యలపై ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ...స్థానిక ప్రజలకు తాగునీటి పైప్‌లైన్ల ద్వారా మురికి నీరు వస్తోందని తమ దృష్టికి తీసుకువచ్చిన కారణంగా ఈ సమీక్ష నిర్వహించామని తెలిపారు.ఎక్కడైతే పాత పైప్‌లైన్లు ఉన్నాయో అక్కడి నుంచి పాత పైపులు తొలగించి, కొత్త పైప్‌లైన్ వేయాలని తక్షణమే చర్యలు తీసుకోవాలని జలమండలి అధికారులను ఆదేశించారు.ప్రజలకు శుభ్రమైన తాగునీరు నిరంతరాయంగా అందడం ప్రభుత్వ ప్రాధాన్యత అని కూడా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జలమండలి జిఎం శ్రీనివాస్ రెడ్డి, అధికారులు ,ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కుంభమేలా చేసుకున్న పుణ్యమేంది

# మేడారం చేసుకున్న పాపమేంది

### ఆదివాసీ జాతరకు కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే

### కేంద్రానికి సీఎం రేవంత్ డిమాండ్

### మేడారం సందర్శన.. అభివృద్ధి పనులపై సమీక్ష

### గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు

### నిలువెత్తు బంగారం సమర్పించిన రేవంత్ రెడ్డి



ములుగు, సెప్టెంబర్ 24 (నమస్తే ఉదయం)

ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు- తన జన్మ ధన్యమైనట్లేనన్నారు. సమ్మక్క- సారలమ్మ ఆశీస్సులతో 2023 ఫిబ్రవరి 6న ఇక్కడినుంచే పాదయాత్ర మొదలు పెట్టా. తెలంగాణకు పట్టిన చీడపీడలను వదిలించేందుకు ఈ గడ్డపై నుంచి అడుగులు వేశాం. ఆనాడు పాలకులు సమ్మక్క -సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. కానీ, మా ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసులను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఇందులో భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొనేందుకే ఇక్కడికి వచ్చానని వివరించారు. 100 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు చూడాలి. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించాం. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనేలా నిర్మాణాల రూపకల్పన చేశాం. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే వంద రోజుల్లో నిష్ఠతో పనులు పూర్తి చేయాలి. రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తాం. స్థానికుల భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యం. మహా జాతరకు మళ్లీ వస్తా. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు మేడారం ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను సీఎం రేవంత్ తెలుసుకున్నారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి వనదేవతలను సందర్శిస్తున్నా. ప్రకృతి వైపరీత్యాలనూ తట్టు-కునేలా శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళికలు, డిజైన్‌లను అధికారులు పూజారులకు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం, వారి ఏకాభిప్రాయం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు- స్పష్టం చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, వారి సంప్రదాయాలు, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని.. వారి సంప్రదాయంలో ఏమాత్రం మార్పు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధిని డబ్బులతో కాకుండా భక్తితో చూడాలని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా పనులు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను

..మిగతా 2లో

## కేసీఆర్ కుటుంబ జల్సాలకు

# రాష్ట్రం తాకట్టు

### లక్షల కోట్లు అప్పులు చేసి ఆగం చేసారు

### మండిపడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

ఖమ్మం, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం)



రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి తెచ్చిన ఏడున్నర లక్షల కోట్ల అప్పులు ఏమయ్యాయని ప్రశ్నిస్తే.. పదేండ్లు పరిపాలించిన నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమాలు నిలదీస్తే సమాధానంచెప్పడం లదన్నరు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు వస్తాయని భావించి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కుటుంబం చేతిలో పదేండ్లు తెలంగాణ బందీ అయ్యిందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో నెలకు 11 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని, గత పాలకులు చేసిన 26 వేల కోట్ల అప్పుకు 11.50 శాతం ఉన్న వడ్డీని 8 శాతానికి తగ్గించామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం క్యాబినెట్ పనిచేస్తున్న తీరును చూసి రాష్ట్రవ్యాప్తంగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు.ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి జిల్లా నాయకులే కాదు.. ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరడానికి వస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను విధ్వంసం చేశారని, వారి కుటుంబ అవసరాల కోసం రాష్ట్రాన్ని తాకట్టు- పెట్టారని మండిపడ్డారు. అప్పుల భారం నుంచి రాష్ట్రాన్ని బయటపడేసేందుకు

..మిగతా 2లో

## ఢిల్లీలో 71వ జాతీయ చలనచిత్ర

# పురస్కారాల ప్రదానం



### ఉత్తమ చిత్రంగా విధు వినోద్ చోప్రా '12th ఫెయిల్'

### ఉత్తమ నటులుగా షారుఖ్ ఖాన్, విక్రాంత్ మాస్సే

### 'మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే' చిత్రానికి రాణీ ముఖర్జీకి ఉత్తమ నటి అవార్డు

### తెలుగులో బేబి, బలగం, హనుమాన్ చిత్రాలకు పురస్కారాలు

### 'బేబి' చిత్రంలోని పాటకు ఉత్తమ గాయకుడిగా పీవీఎన్ఎస్ రోహిత్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం)

భారతీయ సినిమా రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావించే జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానోత్సవం మంగళవారం ఢిల్లీలో వైభవంగా జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా విజేతలు అవార్డులను అందుకున్నారు. ఈ ఏడాది జాతీయ వేదికపై తెలుగు సినిమా తన సత్తాను చాటింది. 'బేబి', 'బలగం', 'హనుమాన్' వంటి చిత్రాలు పలు కీలక విభాగాల్లో పురస్కారాలు

..మిగతా 2లో

## కృష్ణా, గోదావరి జలాల వాటాలో రాజీపడం

### ఆల్మట్టి ఎత్తుపై సుప్రీంను ఆశ్రయిస్తాం.. ఢిల్లీలో మంత్రి ఉత్తమ్ వెల్లడి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం)



కృష్ణా జలాల వివాదంపై ఢిల్లీలో కృష్ణా ట్రిబ్యునల్ ముందు తెలంగాణ ప్రభుత్వం తమ వాదనలను వినిపిస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, తమ వాదనల వివరాలను వెల్లడించారు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి డ్యామ్ ఎత్తును పెంచే అంశాన్ని తెలంగాణ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని, ఈ విషయంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలలో ఏ ప్రభుత్వం ఉన్నా తమ రాష్ట్ర వాటా విషయంలో రాజీ పడేది లేదని.. కృష్ణా, గోదావరి జలాల్లో తమ వాటా కోసం రాజీలేని పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ తరపున సీనియర్ అడ్వకేట్ వైద్యనాథన్ మూడు రోజుల పాటు- వాదనలు వినిపిస్తున్నారు. కృష్ణా నది ప్రవాహం, క్యాచ్‌మెంట్ ఏరియా, జనాభా వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని తమకు 70 శాతం నీటి వాటా కేటాయించాలని

..మిగతా 2లో

## స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

### బీఆర్ఎస్ శ్రేణులకు హరీష్ రావు పిలుపు

సంగారెడ్డి, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం)



స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు సిద్ధంగా ఉండాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సూచించారు. మంగళవారం మునిపల్లి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సమక్షంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సంద ర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండి.. పల్లెలో గులాబీలా జెండాలు ఎగిరే విధంగా కృషి చేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన దొంగ హామీలను గడపగడపకు వివరించాలని హరీష్ రావు సూచించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను గ్రామాల్లో గడపగడపకూ వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు- వేసినందుకు రాష్టంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురవుతున్నారో ప్రజలకు గడపగడపకూ తిరిగి ప్రజలకు అర్థం అయ్యేలా వివరించాలని సూచించారు. పార్టీ కోసం

..మిగతా 2లో

# వాటర్ షెడ్ కార్యక్రమాల ద్వారా ఎంతో మేలు

## వర్క్ షాప్ లో పాల్గొన్న అధికారులు



బుద్వేల్, సెప్టెంబరు 23 (నమస్తే ఉదయం): వాటర్ షెడ్ కార్యక్రమాలలో సోషల్ మీడియా పాత్ర అన్న అంశంపై రెండు రోజుల పాటు రాజేంద్రనగర్ లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పం చాయతీరాజ్ సంస్థ (ఎన్ఐఆర్డీపీఆర్) నిర్వహించనున్న జాతీయ వర్క్షాప్ మంగళవారం ప్రారంభమైంది. భారత ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ కు చెందిన భూ వనరుల శాఖ, రాజేంద్రనగర్ లోని ఎన్ఐంపీఆర్ లు ఈ వర్క్ షాప్ ను నిర్వహిస్తున్నాయి. ఒంగోలు లోని ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డీవీఆర్ మూర్తి ఈ వర్క్ షాప్ ను ప్రారంభించి ప్రసంగించారు. వాటర్ షెడ్ కార్యక్రమాల ద్వారా గ్రామీణ రైతులు, ప్రజలు అనేక విదాలుగా లాభాలు పొందుకోగలుగుతారన్నారు. వ్యవసాయానికి, మత్స్య సంపదను అభివృద్ధి చేసుకోవడానికి, భూ గర్భ జలాలను పెంపొందించడానికి, తాగునీటి అవసరాలను తీర్చుకోవడానికి ఇలా అనేక రకాలుగా వాటర్ షెడ్ పథకాల ద్వారా ఉపయోగం ఉ ంటుందన్నారు. దీనిపై సోషల్ మీడియా వేదికగా డాక్యుమెంటేషన్ చేసి గ్రామీణ ప్రజలలో అవగాహన కల్పిం చాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన పథకం కూడా ఈ విషయాన్నే బలపరుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఐఆర్ డీ పీ ఆర్ కు చెందిన డాక్టర్ సురేశ్ బాబు, డాక్టర్ కృష్ణ లోహి దాస్, డాక్టర్ వాణిశ్రీ జోసెఫ్ లు ప్రసంగించారు. వర్షాధారం ఎక్కువగా లేని ప్రాంతాలలో సహజ వనరుల స్థిరమైన నిర్వాహణ కోసం 2021 లో ప్రారంభించిన ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన కార్యక్రమంలో బాగంగా వాటర్షెడ్ డెవలప్మెంట్ పథకం క్రింద ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు.






రాజేంద్రనగర్ హరి హర క్షేత్రంలో మంగళ గౌరీ దేవీ అమ్మవారి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు

కాటేదాన్ బంగారు మైసమ్మ దేవాలయంలో గాయత్రీ మాత అలంకరణలో కొలువుదీరిన అమ్మవారు

బుద్వేల్, నమస్తే ఉదయం




ఆర్టీసీ క్రాస్ రోడ్డులో గల అంజయ్య భవన్ ముందు ధర్నా చేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం, సీ ఐ టీ యు నాయకులు

## కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారానే పథకాలు అందచేయాలి : కోటం రాజు

### ప్రైవేటు బీమా కంపెనీలకు ఇచ్చిన రూ.346 కోట్లు తిరిగి బోర్డులో జమచేయాలి: పాలడుగు భాస్కర్, ఎస్ రామ్మోహన్‌లు



కార్మిక శాఖ అధికారులకు వినతి పత్రం అందచేస్తున్న నాయకులు

హైదరాబాద్, సెప్టెంబరు 23 (నమస్తే ఉ దయం) : భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెం. 12ను సవరించి, కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు అందించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కోటం రాజు ప్రభుత్వాన్ని కోరారు. ఆర్టీసీ క్రాస్ రోడ్డులో గల అంజయ్య భవన్ లో గల రంగారెడ్డి జిల్లా కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయం ముందు మంగళవారం సీ ఐ టీ యు, భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కోటం రాజు, ఎస్ రామ్మోహన్, సీ ఐ టీ యు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, భవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జి చైతన్య లు మాట్లాడారు. అక్రమంగా ప్రైవేట్ బీమా కంపెనీలకు ఇచ్చిన రూ.346 కోట్లు తిరిగి బోర్డులో జమ చేయాలని కోరారు. తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణానికి రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.2 లక్షలకు పెంచుతూ, శాశ్వత, సాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు స్కీములను ప్రైవేట్ ఇన్ఫూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం 12ను 2025 జూలై 22 న విడుదల చేసిందన్నారు. జీఓ విడుదల చేసిన రెండు రోజులకే ప్రైవేట్ బీమా కంపెనీలైన క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి రూ.250 కోట్లు, ఎర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి రూ.94 కోట్లు, ట్రెయిల్ బ్లెజర్ అనే బ్రోకర్స్ సంస్థ ద్వారా రూ.346 కోట్లు ప్రైవేట్ బీమా కంపెనీలకు అక్రమంగా బదిలీ చేశారన్నారు . 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం నిబంధనలకు విరుద్ధంగా ఇవ్వడం దుర్మార్గమన్నారు. అలా కాకుండా 1996 భవన నిర్మాణ కార్మికుల కేంద్ర చట్టం ప్రకారం ....వెల్ఫేర్ బోర్డు కు అడ్వైజరీ కమిటీని నియమించి వారి నిర్ణయం ప్రకారమే బోర్డు నిధులను ఖర్చు చేయాలన్నారు . కానీ వెల్ఫేర్ బోర్డు అడ్వైజరీ కమిటీని నియమించకుండా ప్రభుత్వం, కార్మిక శాఖ అధికారులు కమిషన్లకు కక్కుర్తి పడి ఎలాంటి గుర్తింపు లేని ఇన్సూరెన్స్ కంపెనీలకు స్కీములను అప్పగించి కార్మికుల నోట్లో మట్టిగొట్టాలని చూస్తున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2009 నుండి 2026 వరకు బోర్డులో నమోదు చేసుకున్న కార్మికులు 27,12,979 మంది ఉండగా, 15 లక్షల మందిని మాత్రమే రెన్యువల్ చేసి ఒక్కొక్క కార్మికుడికి ప్రీమియం రూ.2,309/-ల చొప్పున 15 లక్షల మంది కార్మికులకు రూ.346.36 కోట్లు (ప్రైవేట్ బీమా కంపెనీలకు అప్పనంగా కట్టబెట్టారన్నారు. 12 లక్షలకు పైగా కార్మికుల కార్డులు రెన్యువల్ చేయకుండా వారికి అన్యాయం చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రస్తుతం బోర్డు అమలు చేస్తున్న 12 రకాల స్కీముల్లో 4 మాత్రమే ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇచ్చి, మిగతా 8 స్కీములైన వివాహ కానుక, ప్రసూతి కానుక, హాస్పిటల్ ఖర్చులు, దహన సంస్కారాల ఖర్చుల వంటి తదితర స్కీములను ప్రభుత్వం, బోర్డు అధికారులు కార్మికులకు అందకుండా చేస్తున్నారని వాపోయారు. కార్మికులకు హెల్త్ టెస్టుల పేరుతో సిఎస్సి సంస్థకు రూ.463 కోట్లు దోచి పెట్టారన్నారు . నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా దారి మళ్లిస్తూ కార్మికులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాలు సకాలంలో ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే జీఓ నెం.12ను సవరించి ఇన్సూరెన్స్ కంపెనీలకు కాకుండా ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. అక్రమంగా బీమా కంపెనీలకు ఇచ్చిన రూ.346 కోట్లు బోర్డులో జమ చేయాలని, పెండింగ్ లో ఉన్న క్లెయిమ్స్ కు నిధులు వెంటనే విడుదల చేయాలని, రెన్యువల్ కాని 12 లక్షల మంది కార్మికుల బోర్డు కార్డులను యుద్ధప్రాతిపదికన రెన్యువల్ చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు.

## కుంభమేలా చేసుకున్న పుణ్యమేంది మేడారం చేసుకున్న పాపమేంది

మొదటి పేజీ తరువాయి...

ఆదేశించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. జంపన్న వాగులో నీరు నిల్వ ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు.ఇంకా ఆలయ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు- చేయాలని కూడా సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్ని-కై-నప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటున్నానని అమ్మవార్ల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆదివాసీల పోరాటానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తి అని కొనియాడారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఏ సంక్షేమ పథకం అయినా ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని అన్నారు. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం మా జీవితంలో గొప్ప ఘట్టం. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధం. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు, పూజారులు, సంప్రదాయ కుటుంబాలందరినీ భాగస్వాములను చేస్తున్నాం అని స్పష్టం చేశారు. మహాజాతరకు ముందే పనులు పూర్తిచేసేలా అధికారులు పగలు, రాత్రి పనిచేయాలని ఆదేశించారు. భక్తితో, సమ్మక్క మాలధారణ చేసినట్లుగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అదే సమయంలో, కేంద్రంపై విరుచుకుపడిన సీఎం రేవంత్ రెడ్డి, కుంభమేళాకు వేలకోట్లు- ఇస్తున్న కేంద్రం, ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు నిధులు ఎందుకు ఇవ్వడంలేదు? జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. మహాజాతర సమయంలో తిరిగి వచ్చి, ఈ జాతరను మరింత ఘనంగా నిర్వహిస్తామని భక్తులకు హామీ ఇచ్చారు.చివరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ పూజారులను సత్కరించారు. అలాగే ఆయన నిలువెత్తు బంగారాన్ని అమ్మవారికి సమర్పించారు.

## కేసీఆర్ కుటుంబ జల్సాలకు రాష్ట్రం తాకట్టు

మొదటి పేజీ తరువాయి...

ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రిని పలుమార్లు కలిశామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు ఉప్పు, పప్పు ఏది కొనుగోలు చేసినా పన్ను చెల్లిస్తున్నారని, ఆ పన్నులతోనే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. రాష్ట్ర ఖజానాలోని ప్రతి పైసాకు అధికారులు జవాబుదారీగా ఉ ండాలని సూచించారు. ఉద్యోగులు సకల జనుల సమ్మె చేసి ప్రత్యేక రాష్ట్రం కోసం కృషి చేస్తే గత పాలకులు ఉద్యోగులకు సంబంధించిన రూ.15 వేల కోట్ల బకాయిలు చెల్లించలేదని వెల్లడించారు. తమప్రభుత్వం రాగానే నెలకు రూ.700 కోట్ల చొప్పున ఉ ద్యోగుల బకాయిలు చెల్లించుకుంటూ వస్తున్నామని వివరించారు. పదేండ్లలో రాష్ట్రంలో ఒక బడి, రోడ్డు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ప్రజలకు దక్కలేదన్నారు. గోదావరిపై లక్ష కోట్లు- అప్పు తెచ్చి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డితో కలిసి రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని వివరించారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి


మొదటి పేజీ తరువాయి...

పనిచేసే వారికి గుర్తింపు తప్పనిసరి.. పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు వస్తుందని అన్నారు. కష్టకాలంలో పార్టీని బలోపేతం చేసేవారికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటు-ందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం పనిచేసేవారికి తగిన గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డి, మునిపల్లి మాజీ ఎంపీపీ శైలజ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మంతురి శశికుమార్, యువత అధ్యక్షుడు ఆనంద్, నాయకులు పెద్దలోడి వెంకటేశం, పెద్దలోడి మొగులయ్య, శంకరయ్య, విట్టల్, పాండు, నాగేష్, దత్తు, ఈశ్వరప్ప, సుధాకర్, పవన్ రెడ్డి, రవి తదితరులు ఉన్నారు.

## పాత టైర్లను లోడ్ చేసిన డీసీఎంలో చెలరేగిన మంటలు



బుద్వేల్, సెప్టెంబరు 23 (నమస్తే ఉదయం) : మైలార్దేవుపల్లి సమత కాలనీలో పాత టౌర్ల గోదాములో టైర్లను లోడ్ చేస్తున్న ఓ డీసీఎం లో ఉ న్నట్లుండి మంటలు చెలరేగాయి. ఆకస్మాత్తుగా జరిగిన ఈ సంఘటన తో డ్రైవర్ అప్రమత్తమై పోలీసులుకు, అగ్నిమాపక సిబ్బం దికి సమాచారం ఇచ్చారు. దీంతో అగ్ని మాపక సిబ్బంది వచ్చి మంటలు ఆర్పివేశారు. మం గళవావారం తెల్లవారుజామున ఈ సంఘటన జరిగింది. కేసు నమోదు చేసుకున్న మైలార్దేవుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.





అత్తాపూర్ అంబియన్స్ ఫోర్ట్ లో అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్న భవనాలు

## అంబియెన్స్ ఫోర్ట్ కాలనీలో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు

బుద్వేల్, సెప్టెంబరు 23 (నమస్తే ఉదయం) : అత్తాపూర్ అంబియెన్స్ ఫోర్ట్ కాలనీ లో అనుమతులకు విరుద్ధంగా బహుళ అంతస్తు భవనాలు నిర్మిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు వాపోతున్నారు. ఇదే విషయమై రాజేంద్రనగర్ టౌన్ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. విల్లా నెంబర్ 56 కు సంబందించి 150 గజాలలో నాలుగంతస్థులు నిర్మిస్తున్నారని, కానీ అక్కడ అనుమతులు తీసుకున్నది రెండు అంతస్థులకే అని గుర్తు చేశారు. విల్లా నెంబర్ 61వద్ద ఎలాంటి నిబంధనలు పాటించకుండ రోడ్డు వరకు నిర్మాణాలు చేస్తున్నారన్నారు. దీని వల్ల గేటెడ్ కమ్యూనిటీ లో అన్ని విధాలుగా ఇబ్బందులు కలుగుతాయన్నారు. కొత్తగా నిర్మాణం చేస్తున్న ఈ భవనాలపై అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

### పరిశీలించి చర్యలు తీసుకుంటాం : ఏసీపీ శ్రీధర్

అంబియెన్స్ ఫోర్ట్ కాలనీలో నిర్మాణంలో ఉన్న భవనాలలో డీవియేషన్ ఉన్నట్లు తమకు ఫిర్యాదులు వచ్చాయి. దానిపై సిబ్బందిని పంపించి విచారణ చేయించాం. డీవీయేషన్ ఉన్నట్లు తెలిస్తే నోటీసులు ఇచ్చి చర్యలు తీసుకుంటాం.



## ఢిల్లీలో 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాల ప్రదానం

మొదటి పేజీ తరువాయి...

గెలుచుకుని తెలుగు సినీ పరిశ్రమకు గర్వకారణంగా నిలిచాయి.విధు వినోద్ చోప్రా నిర్మించి, దర్శకత్వం వహించిన '12%ష్ట్ర% ఫెయిల్' ఉత్తమ ఫీచర్ ఫిల్మ్‌గా నిలిచింది. ఈ చిత్రంలో అద్భుతమైన నటన కనబరిచినందుకు విక్రాంత్ మాస్సే, 'జవాన్' చిత్రానికి గాను షారుఖ్ ఖాన్ సంయుక్తంగా ఉత్తమ నటుడి అవార్డును పంచుకున్నారు. 'మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే' చిత్రంలో తన నటనతో ఆకట్టుకున్న రాణీ ముఖర్జీ ఉత్తమ నటిగా పురస్కారం అందుకున్నారు.

తెలుగు సినిమాకు దక్కిన గౌరవం

ఈసారి తెలుగు సినిమా పలు విభాగాల్లో తనదైన ముద్ర వేసింది. 'బేబి' చిత్రంలోని 'ప్రేమిస్తున్నా' పాటకు గాను పీవీఎన్ఎస్ రోహిత్ ఉత్తమ నేపథ్య గాయకుడిగా ఎంపికయ్యారు. ఇదే చిత్రానికి సాయి రాజేష్ ఉత్తమ ఒరిజినల్ స్క్రీన్‌ప్లే రచయితగా అవార్డు గెలుచుకున్నారు. 'బలగం' సినిమాలోని 'ఊరు పల్లెటూరు' పాటకు కాసర్ల శ్యామ్ ఉత్తమ గీత రచయితగా జాతీయ పురస్కారాన్ని కైవసం చేసుకున్నారు. ఇక 'హనుమాన్' చిత్రానికి గాను జెట్టి వెంకట్ కుమార్ ఉ త్తమ విజువల్ ఎఫెక్ట్స్ విభాగంలో పురస్కారం అందుకున్నారు. 'గాంధీ తాత చెట్టు' చిత్రానికి సుకృతి వేణి బండ్రెడ్డి ఉత్తమ బాలనటిగా ఎంపికయ్యారు.

### 71వ జాతీయ చలనచిత్ర పురస్కారాల పూర్తి జాబితా

ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: 12th ఫెయిల్ (విధు వినోద్ చోప్రా)
ఉత్తమ నటుడు: షారుఖ్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మాస్సే (12thఫెయిల్)
ఉత్తమ నటి: రాణీ ముఖర్జీ (మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే)
ఉత్తమ వినోదాన్ని అందించిన ప్రజాదరణ పొందిన చిత్రం: రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ (కరణ్ జోహార్)
ఉత్తమ దర్శకత్వం: సుదీప్తో సేన్ (ది కేరళ స్టోరీ)
ఉత్తమ సహాయ నటుడు: విజయరాఘవన్ (పూక్కాలం), ఎం. ఎస్. భాస్కర్ (పార్కింగ్)
ఉత్తమ సహాయ నటి: ఊర్వశి (ఉల్లొళుక్కు), జానకి బోడివాలా (వశ్)
ఉత్తమ నూతన దర్శకుడు: ఆశిష్ అవినాష్ బెండే (ఆత్మపాంప్లెట్)
ఉత్తమ బాలల చిత్రం: నాల్ 2
ఉత్తమ బాలనటులు: సుకృతి వేణి బండ్రెడ్డి (గాంధీ తాత చెట్టు), కబీర్ ఖందారే (జిప్సీ), త్రీషా థోసర్, శ్రీనివాస్ పోకలే, భార్గవ్ జగతాప్ (నాల్ 2)
జాతీయ, సామాజిక, పర్యావరణ విలువలతో కూడిన ఉత్తమ చిత్రం: సామ్ బహదూర్
ఉత్తమ నేపథ్య గాయకుడు: పీవీఎన్ఎస్ రోహిత్ (బేబి - ప్రేమిస్తున్నా)
ఉత్తమ నేపథ్య గాయని: శిల్పా రావు (జవాన్ - చలేయా)
ఉత్తమ గీత రచయిత: కాసర్ల శ్యామ్ (బలగం - ఊరు పల్లెటూరు)
ఉత్తమ విజువల్ ఎఫెక్ట్స్: జెట్టి వెంకట్ కుమార్ (హను-మాన్)
ఉత్తమ స్క్రీన్‌ప్లే (ఒరిజినల్): సాయి రాజేష్ (బేబి), రామ్‌కుమార్ బాలకృష్ణన్ (పార్కింగ్)
ఉత్తమ సంభాషణలు: దీపక్ కింగ్రానీ (సిర్ఫ్ ఏక్ బందా కాఫీ హై)
ఉత్తమ సినిమాటోగ్రఫీ: ప్రసంతను మహాపాత్ర (ది కేరళ స్టోరీ)
ఉత్తమ సౌండ్ డిజైన్: సచిన్ సుధాకరన్, హరిహరన్ మురళీధరన్ (యానిమల్)
ఉత్తమ ఎడిటింగ్: మిథున్ మురళి (పూక్కాలం)
ఉత్తమ ప్రొడక్షన్ డిజైన్: మోహన్‌దాస్ (2018)
ఉత్తమ కాస్ట్యూమ్ డిజైన్: సచిన్ లోవలేకర్, దివ్య గంభీర్, నిధి గంభీర్ (సామ్ బహదూర్)
ఉత్తమ మేకప్: శ్రీకాంత్ దేశాయ్ (సామ్ బహదూర్)
ఉత్తమ కొరియోగ్రఫీ: వైభవి మర్చంట్ (రాకీ ఔర్ రాణీ కీ ప్రేమ్ కహానీ - ఢిండోరా బాజే రే)
ఉత్తమ డాక్యుమెంటరీ: గాడ్ వల్చర్ అండ్ హ్యూమన్ (రిషిరాజ్ అగర్వాల్)
ఉత్తమ షార్ట్ ఫిల్మ్: గిధ్ (ది స్కావెంజర్) (మనీష్ సైనీ)
ఉత్తమ సినీ విమర్శకుడు: ఉత్పల్ దత్తా
దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం: మోహన్ లాల్

# పెట్టుబడిదారీ వ్యవస్థను కూల్చడమే శీనన్నకిచ్చే ఘనమైన నివాళి

**సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్**

జనగామ, సెప్టెంబర్ 23 ( నమస్తే ఉదయం):: సిపిఎం సీనియర్ నాయకులు కార్మికా ఉద్యమ నేత ధర్మకంచ ఎర్ర సూర్యుడు అమరజీవి కామ్రేడ్ బోట్ల చిన్న శ్రీనివాస్ ప్రథమ వర్ధంతి సభ జిల్లా కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్ హాల్లో ఇర్రి అహల్యా అధ్యక్షతన జరిగింది. శ్రీనివాస్ చిత్రపటానికి నివాళు లర్పించిన అనంతరం సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.డి అబ్బాస్ మాట్లాడుతూ దేశంలో పెట్టుబడిదారీ విధాన ఫలితంగా 80 సంవత్సరాలుగా స్వతంత్ర అనంతరం దేశంలో ఆర్థిక అసమానతలు పేదరికం దారిద్రం పెరిగి ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. ఒకవైపు కార్పొరేట్ ఆదాయం ఘనంగా లక్షల కోట్లలో పెరుగుతుంటే, పేదల ఆదాయం కిందికి పడిపోయి జీవన ప్రమాణాలు చాలా దారుణంగా ఉందన్నారు. విద్యా వైద్యానికి దూరంగా ఉంటున్నారని,ప్రజలు అభివృద్ధి నోచుకోవడం లేదని, అభివృద్ధి ఫలాలు పేదలకు అందడం లేదని, దేశ సంపదను దోచుకుంటు తన సంపదను, లాభాలు సాధించుకొని, ప్రజలను ఇబ్బంది పాలు చేస్తున్న కాంగ్రెస్, బిజెపి బిఆర్ఎస్ లాంటి పార్టీలు తాత్కాలికంగా సంక్షేమ పథకాలు ఇస్తూ ప్రజలను ఆశల్లో భ్రమల్లో ఉంచుతున్నాయన్నారు. ఆర్థిక



కార్మిక నాయకుడు బోట్ల చిన్న శ్రీను మొదటి వర్ధంతి సభలో మాట్లాడుతున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎం.డీ అబ్బాస్

అసమానతలేని కమ్యూనిస్టు సమాజ స్థాపన చేయడమే శ్రీనివాస్ కి ఇచ్చి నిజమైన ఘన నివాళి అన్నారు. పార్టీ సభ్యులందరూ, శ్రేణులు వారి ఆశయాల కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి మాట్లాడుతూ జనగామ జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న దైనందిన సమస్యలపై నిరంతరం పోరాటాల నిర్వహిస్తూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, జిల్లాలో ఇండ్ల స్థలాలు రేషన్ కార్డులు పెన్షన్లు తెగిన రోడ్లను మరమ్మత్తు చేయాలని యూరియా రైతులకు అందించాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఉపాధి హామీ కార్మికులకు పెండింగ్ బిల్లులు ఇవ్వాలని విద్యా వైద్యం ఫ్రీగా అందించాలని వృత్తిదారులకు రక్షణ కల్పించాలని అనేక సమస్యలపై ఉద్యమాలు నిర్వహిస్తూ ప్రజల పక్షాన నిలబడుతుంది సిపిఎం. సిపిఎం చేసే ప్రజాఉద్యమాలకు ప్రజల సహకరించాలని ఈ సందర్భంగా కోరారు. డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో చదువుకున్న యువతకు ఉద్యోగాలు కల్పించాలని నోటిఫికేషన్ ఇవ్వాలని నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇవ్వాలని యువత సన్మార్గంలో నడిచి దేశ అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకు సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్, సాంబరాజు యాదగిరి, బొట్ల శేఖర్, హనుమకొండ జిల్లా కార్యదర్శి గాదె ప్రభాకర్ రెడ్డి, డాక్టర్ గోపాల్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి జోగు ప్రకాష్, బోడ నరేందర్, పోతునూరు ఉపేందర్, బెల్లంకొండ వెంకటేష్, మునిగల రమేష్, భూక్య చందు నాయక్, శ్రీనివాస్, గిట్ల గణేష్, ఎండి అజారుద్దీన్, గంగాపురం మహేందర్, మాచర్ల సారయ్య, దాసగాని సుమ, ఏదునూరి మదార్, బాలిన వెంకట మల్లయ్య, లలిత, తదితరులు పాల్గొన్నారు



## జీవో నెంబర్ 12ను సవరించాలి

**సిఐటియు జిల్లా కార్యదర్శి వి వి నరసింహ**

గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్23(నమస్తే ఉదయం)భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు స్కీం లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వాలనే జీవో నెంబర్ 12 ను వెంటనే సవరించి, కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుండే సంక్షేమ పథకాలు అందించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి వి వి నరసింహ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఏసీఎల్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ భవన , ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద మరణానికి 10 లక్షలు, సహజ మరణానికి రెండు లక్షల పెంచుతూ, శాశ్వత పాక్షిక అంగవైకల్యం ఈ నాలుగు స్కీం లను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 12ను తీసుకువచ్చిందని దీనిని సీఐటీయు సంఘంగా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. జీవో విడుదల చేసిన రెండు రోజులకే ప్రైవేటు భీమా కంపెనీలైన క్రెడిట్ యాక్సిస్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీకి 250 కోట్లు, ఏర్గో జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీకి 94 కోట్లు, ట్రైన్ బ్లేజర్ అనే బ్రోకర్ సంస్థ ద్వారా 346 కోట్లు ప్రైవేటు భీమా కంపెనీలకు కార్మికుల సొమ్మును అక్రమంగా బదిలీ చేశారని విమర్శించారు. ప్రభుత్వ రంగంలో ఉంటేనే సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని ప్రైవేట్ కంపెనీలకు అప్పగిస్తే అవినీతి పెరిగి కార్మికులకు పరిహారాలు అందే అవకాశమే లేకుండా పోతుందని అన్నారు. ఇప్పటికే కార్మికులకు హెల్త్ టెస్టుల పేరుతో సిఎస్సి సంస్థకు 463 కోట్లు దోచి పెట్టారని విమర్శించారు. ఈ విధంగా నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిధులను దారి మళ్లీస్తూ కార్మికులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కావున ప్రభుత్వం వెంటనే జీవో నెంబర్ 12 సవరించి, ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వకుండా ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, కార్మికులు పొంటన్న, సామెల్, నర్సింలు,బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ విద్య బ్రాండ్ అంబాసడర్ గా ఎస్ శ్రీధర్ నియామకం



గద్వాల జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం) పర్యావరణ విద్యా కార్యకలాపాలకు పర్యావరణ విద్యా బ్రాండ్ అంబాసడర్గా తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ డైరెక్టర్ డబ్ల్యూ జి ప్రసన్నకుమార్ నియమించారు. పర్యావరణ పరిరక్షణ, సుస్థిరత మరియు విద్య పట్ల నిబద్ధతను గుర్తించి బ్రాండ్ ఎస్ శ్రీధర్ ని పర్యావరణ విద్య అంబాసడర్గా నియమించారు. మన పర్యావరణ పరిరక్షణ కోసం సామూహిక చర్యలను ప్రోత్సహించడానికి ఒక గొప్ప ఆదర్శంగా, ప్రతినిధిగా వ్యవహరిస్తారు.మీ బాధ్యతలు ఇక్కడ ఉన్నాయి, కానీ వీటికి మాత్రమే పరిమితం కాదు: పర్యావరణ అవగాహన, పరిరక్షణ మరియు సుస్థిర పద్ధతుల సందేశాన్ని ప్రోత్సహించడం.కార్యక్రమాలు, ప్రచారాలు మరియు ప్రజా కార్యక్రమాలలో తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్కు ప్రాతినిధ్యం వహించడం. పర్యావరణ విద్యా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడానికి పాఠశాలలు, కళాశాలలు కమ్యూనిటీలను ప్రోత్సహించడం.పర్యావరణ పరిరక్షణకు ఉపయోగపడే వినూత్న ఆలోచనలు , కార్యక్రమాలకు మద్దతు ఇవ్వాలని డబ్ల్యూ జి ప్రసన్నకుమార్ , హైదరాబాద్ ఎన్ జి సి డైరెక్టర్, తెలంగాణ కాలుష్యం నియంత్రణ మండలి కోరారు.



## ర్యాలంపాడ్ ఆర్ అండ్ ఆర్ సెంటర్‌ను పరిశీలించిన గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

ధరూర్, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం)ధరూర్ మండలం పరిధిలోని ర్యాలంపాడు గ్రామ శివారులో నూతనంగా నిర్మిస్తున్న అర్ అండ్ ఆర్ సెంటర్ ను మంగళవారం గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో పునరవాస కేంద్రం లో నెలకొన్న సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. లబ్ధిదారులకు వచ్చిన ఇందిరమ్మ ఇండ్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం అధికారులతో మాట్లాడి ఆర్ అండ్ ఆర్ సెంటర్ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంటా మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి,, రఘువర్ధన్ రెడ్డి, నాగన్న, పంచాయతీ కార్యదర్శి, విజయ్, పురుషోత్తం రెడ్డి, రంగన్న, రంగ రెడ్డి,అంపన్న, తిమ్మప్ప, నర్సింహులు, అధికారులు, గ్రామస్థులు యువకులు, తదితరులు పాల్గొన్నారు



ఆర్య వైశ్య మహిళా మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

## జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు డా.మాధంశెట్టి వరూధిని, కార్యవర్గం కృషితో విజయవంతమైన బతుకమ్మ సంబరాలు...**

జనగామ, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం): జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం, జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ మాధంశెట్టి వరూధిని ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు మంగళవారం జిల్లా కేంద్రం లోని ఓ ఫంక్షన్ హాల్ ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఉప్పల శారద విశిష్ట అతిథులుగా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సామ్రాజ్య లక్ష్మీ, జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ “ఏ కార్యం అయినా సమిష్టి కృషితోనే విజయవంతం అవుతుంది” అని పేర్కొన్నారు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు వరూధిని మాట్లాడుతూ “మేము పిలుపునిస్తే వెంటనే స్పందించి, ప్రత్యేకంగా బతుకమ్మలు తయారు చేసి, జిల్లా కేంద్రంలో పాల్గొన్న మహిళామణులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. దేవుడిని పూలతో పూజించడం ఒక ఆనందం అయితే, పూలతోనే బతుకమ్మను పూజించడం ప్రకృతిని ఆరాధించడం, ఆ అనుభూతి వర్ణనాతీతం” అని అన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర మహిళా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షురాలు ఉప్పల శారద, సామ్రాజ్య లక్ష్మీ ముఖ్య అతిథిగా విచ్చేసి, మహిళలతో కోలాటాలు ఆడి, ఉత్సాహపరిచారు. అదేవిధంగా ఉత్తమ బతుకమ్మలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రోత్సాహక కానుకలు, లక్కీ డ్రాలు తదితర గిఫ్టులను అందచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కోశాధికారి తమ్మి స్రవంతి ఆర్యవైశ్య మహాసభ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్ జోన్ చైర్మన్ యూత్ జిల్లా విభాగం నాయకులు గంగి శెట్టి మంజు నాథ్, బోనగిరి శ్రవణ్ కుమార్, గాంధీ లిరిల్ కుమార్, జిల్లా లోని మండలాల అధ్యక్షులు, అధ్యక్షురాలు తదితరులు పాల్గొన్నారు.

## సదరం(యు.డి.ఐ.డి) క్యాంపులకు హాజరు కావాలి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత**



జనగామ, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం): సదరం యుడిఐడి క్యాంపులలో పాల్గొనే దివ్యాంగులు ఈనెల 24 వ తేదీ నుండి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, లో క్యాంపులు నిర్వహిస్తున్నందున ఈ సదవకాశాన్ని దివ్యాంగులు వినియోగించుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వసంత మంగళవారం ఒక ప్రకటన తెలిపారు.ఈ నెల 24వ తేదీ నుండి 29వ తేదీ వరకు లెప్రసీ, యాసిడ్ బాధితులు, వినికిడి లోపం ,కంటి చూపు కోల్పోయిన వారు, తల సేమియా, నరాల బలహీనత తదితర రుగ్మతలతో బాధపడుతున్న దివ్యాంగులకు కొత్తవి 110 స్లాట్లు కాగా 87 రెన్యువల్ ఉన్నాయని మొత్తంగా 197 ఉన్నట్లు తెలియజేశారు.స్లాట్ బుకింగ్ చేసుకున్న వారికి ఫోన్ నెంబర్ కి మెసేజ్ రావడం జరుగుతుందని మెసేజ్ వచ్చిన తేదీలలో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లోని యూడిఐడి సదరం క్యాంపు లకు హాజరుకావాలని తెలిపారు. ఇతర వివరాలకు కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయం ఫోన్ నెంబర్ 8008202287 ను సంప్రదించాలన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి, ఎమ్మెల్సీ డాక్టర్ పి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

బంజారాహిల్స్, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం) శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరిగాయి. మహేందర్ రెడ్డి నుంచి జన్మదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు సందేశాన్ని పంపించారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు జితేందర్ రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిచేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తోపాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరసింహారెడ్డి, సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఎమ్మెల్యేలు కాలే యాదయ్య, ప్రకాష్ గౌడ్, రామ్మోహన్ రెడ్డి, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యేలు కేఎస్ రత్నం తో పాటు వివిధ నియోజకవర్గాల ఇన్చార్జీలు రామ్మోహన్ గౌడ్, వజ్రేష్ యాదవ్, బండి రమేష్, పరమేశ్వర్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి, సిరి సతీష్ రెడ్డి తదితరులు మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎల్బీనగర్, కూకట్పల్లి, చేవెళ్ల, తాండూర్ ప్రాంతానికి చెందిన కార్యకర్తలు వేలమంది మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తిరుపతికి చెందిన వేద పండితులు మహేందర్ రెడ్డి, సునీతమ్మ దంపతులకు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఉండాలని ఆశీర్వచనాలు చేశారు.



ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



సమీకృత మోడల్ మార్కెట్ లో జరుగుతున్న పనులను పరిశీలన చేస్తున్న జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ పింకేష్ కుమార్

## మోడల్ మార్కెట్ పనులు వేగవంతంగా చేపట్టాలి

**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పింకేష్ కుమార్**

జనగామ, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం): జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ నగర్ లో సుమారు 6 కోట్ల తో నిర్మిస్తున్న సమీకృత మోడల్ మార్కెట్ భవన నిర్మాణ పనులను జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్ కుమార్ మంగళవారం సంబంధిత అధికారులతో ఆకస్మికంగా సందర్శించి పర్యవేక్షించారు. ప్రజలకు అతి సమీపంలో ఉండాలనే ఉద్దేశంతో చేపట్టిన మోడల్ మార్కెట్ నిర్మాణ పనులను నాణ్యతతో చేపట్టాలని అధికారులు పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు





## గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిస్తున్న శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మ

కొత్తకోట,సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం,) కొత్తకోట పట్టణంలో దేవి నవరాత్రులను పురస్కరించుకొని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయంలో వాసవి మాతను మంగళవారం రెండవ రోజు గాయత్రీ మాతగా అలంకరించి ప్రత్యేక పూజలు అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. పూజలో భాగంగా కన్యపాశుపత హెూమం , సంతాన గౌరీ వ్రతం నిర్వహించారు. పూజా కార్యక్రమాలను ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు భీమా చంద్రకాంత్ , కమిటీ సభ్యులు బీమా ప్రభాకర్ , శ్రీనివాసులు ,నాగరాజు , శంకర్ , భీమ ప్రసన్నలక్ష్మి , భారతి , జయలక్ష్మి , రాధిక , రజిని , స్వర్ణలత తదితరులు ఏర్పాట్లలో పాల్గొన్నారు.

## దేవాదాయ ఇనాం భూములను కాపాడాలి

**చోద్యం చూస్తున్న దేవదాయ శాఖ**

**ఎలాంటి సంబంధం లేని వ్యక్తి పేరుపై దత్త పుత్రుడు గా చూపుతూ ఇనాం భూమి రిజిస్ట్రేషన్**

**కబ్జాదారుల నుండి భూమిని కాపాడాలని గ్రామస్తుల ఆందోళన**



ధరూర్, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం) మండలంలోని నీళహల్లి గ్రామంలో రాజకీయ నాయకులు అండదండలతో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ దేవస్థానికి చెందిన ఇనామ్ భూమి ఆక్రమణకు గురైందని వెంటనే కబ్జాకు గురైన భూమిని కాపాడాలని మంగళవారం గ్రామస్తులు ఆందోళన చేశారు.నీలహల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ భూమి సర్వే నంబర్ 335 పైకి లో గల 5 ఎకరాల 16 గుంటల ఇనామి భూమిని1963 నుండి దేవాలయం భూమిగా కొనసాగుతున్నప్పటికీ ప్రస్తుతం రాజకీయ నాయకులు అండదండలతో ఆ భూమిని కాజేయడానికి కుట్ర చేస్తున్నారని కబ్జా కోరులు దీనిపై కన్నేసి ప్లాట్లుగా ఏర్పాటు చేయడం కోసం అనేక రకాలుగా ప్రయత్నాలు చేస్తున్నారని వారు ఆరోపించారు. విషయం తెలుసుకున్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ మంగళవారం నీళ్లహల్లి గ్రామంలో కబ్జాకు గురైన అట్టి స్థలాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రంజిత్ కుమార్ మాట్లాడుతూ..... సర్వే నంబర్ 335 లోని 5ఎకరాల 16 గుంటల శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం ఇనాం భూమిని ఇరువర్గాల రాజకీయ పార్టీ నాయకులు రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మారుస్తూ కబ్జాకు పాల్పడడమే కాక గ్రామ ప్రజలను నయవంచనకు గురి చేస్తూ అన్యాయానికి ఒడిగట్టారని ధ్వజమెత్తారు. ఎవరైతే శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానానికి పూజారిగా సేవ చేస్తారో అలాంటి వారికి ఈ భూమి ఉపాధికై వ్యవసాయం చేసుకొనుటకు అవకాశం ఉంటుందని 25 సంవత్సరాలకు పైగా ఈ భూమి పైకి ఎవరూ రాలేదని, ఇదే తరుణంలో రాజకీయ నాయకులు ఏకమై కుట్రకు పాల్పడి ఇనామి భూమిలో రాత్రికి రాత్రే కంప పొదల్లను తొలగించి పోలీసుల పహారా మద్య అట్టి భూమిని చదును చేసి ఆక్రమణకు పాల్పడ్డారని ఆరోపించారు దీనిని రియల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చుకొనుటకు కొత్త నాటకానికి తెరలేపి ఇనాం భూమిని కబ్జా చేసుకుని దొంగలించడానికి అనేక రకాలుగా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఈ ఇనాం భూ వ్యవహారం కోర్టు పరిధి ఉన్నప్పటికీ కొంతమంది భూ కబ్జాదారులు సంబంధంలేని కిష్టాచారి వ్యక్తిపై గ్రామానికి సంబంధించిన ఇనాం భూమిని దత్తపుత్రుడుగా చిత్రీకరించి కొత్త నాటకానికి తెరతీస్తూ భూ కబ్జాదారులు కిష్టా చారి పేరుపై రిజిస్ట్రేషన్ చేపించడం అన్యాయమని మండిపడ్డారు. పట్టణంలో జరుగుతున్న కబ్జా ఇప్పుడు గ్రామాలకు పాకిందని, ఈ వ్యవహారం అంతా స్థానిక పాలకుల చేతుల ద్వారా జరుగుతుందని, దేవస్థానానికి సంబంధించిన భూమిని అమ్మిన తరువాత తిరిగి గ్రామానికి కొంత డబ్బులు గుడి కి ఇస్తామని ప్రజలను మభ్యపెట్టాలని ప్రయత్నం చేస్తున్నారని ఇరు పార్టీల నేతల అనుచరులు చేతులు కలిపి కొత్త డ్రామాకు సిద్ధమయ్యారని అన్నారు. కబ్జాకు గురైన ఇనాం భూమి వ్యవహారంపై నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో గ్రామస్తుల తరపున పోరాటం చేస్తామని ఈ విషయంపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 1963 నుండి కూడా 2023 దాకా కిష్మతి ఇనాం గా ఉన్న భూమి, పొజిషన్ లో ఎవరు లేరని తెలిసి అక్రమార్కులు తెరపైకి దత్తపుత్రుడు గా తీసుకవచ్చారని, ఆయన ను ఎప్పుడూ గ్రామస్తులు చూడలేదని నిజానికి మూడు తరాల నుండి బోయ కులానికి చెందిన జంగిలప్ప కుటుంబానకి చెందిన వారు గ్రామం లోని ఆంజనేయ స్వామి కు పూజలు నిర్వహిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్రాములు ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్, ఉపాధ్యక్షులు మునెప్ప,అడివి ఆంజనేయులు, రాము, గ్రామ నాయకులు మాజీ సర్పంచ్ ఇస్మాయిల్, జగదీష్,మని, వెంకటేష్, శ్రీరామ్, చంద్ర శేఖర్, మల్లేష్, చిలుక మునెప్ప,ఆంజనేయులు, గట్టు,మల్దకల్ మండలాల అధ్యక్షులు బలరాం నాయుడు,బి.విష్ణు,మల్ధకల్ చిన్నరాముడు,తదితరులు పాల్గొన్నారు.

# హత్యకు పథకం వేసిన గ్యాంగ్‌ను పట్టుకున్న పోలీసులు

### వ్యాపారి హత్యకు నిందితుల రెక్కీ
### ఇన్ స్పెక్టర్ నరేందర్ ప్రత్యేక దృష్టితో గ్యాంగ్ అరెస్ట్



మీడియాకు కేసు వివరాలు వెల్లడిస్తున్న ఇన్ స్పెక్టర్ నరేందర్


హత్య చేయటానికి తయారు చేసుకున్న ఆయుధాలు



గ్యాంగ్ ఉపయోగించిన ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు

రాజేంద్రనగర్,సెప్టెంబర్23(నమస్తే ఉదయం) ఓ వ్యాపారిని హత్య చేయటానికి పథకం వేసిన గ్యాంగ్ ను మైలార్ దేవ్పల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇన్ స్పెక్టర్ నరేందర్ ప్రత్యేక దృష్టితో గ్యాంగ్ ను అదుపులోకి తీసుకొని విచారించగా హత్య పథకాన్ని గ్యాంగ్ ఒప్పుకున్నారు. ఇద్దరి స్నేహితుల మధ్య వ్యాపార లావాదేవీల్లో విభేధాలు తలెత్తాయి.ఈ నేపథ్యంలో ఒకరు మరొకరిని హత్య చేయడానికి సుపారీ గ్యాంగ్ ని సంప్రదించారు.ఈ నేపథ్యంలో హత్యకు రెక్కీ నిర్వహించిన సుపారి గ్యాంగ్ మంగళవారం పోలీసులు వలపన్ని అరెస్టు చేశారు.మైలార్ దేవ్ పల్లి సీఐ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం...వట్టేపల్లికి చెందిన ఇమ్రాన్ ఖాన్,యాసీన్ ఖాన్,లు గతంలో పాత వాహనాలు అమ్మకము,కొనుయోగలు వ్యాపారం చేసేవారు.వ్యాపార లావాదేవీలలో జరిగిన గొడవల కారణంగా ఇద్దరు విడిపోయారు. సంవత్సరం క్రితం ఇమ్రాన్ ఖాన్ హత్య చేయాలనే ఉద్దేశంతో అతని ఇంటిపై షేక్ అమీర్,మహమ్మద్ సోహెల్ దాడి చేసారు.ఇమ్రాన్ ఖాన్ ఫిర్యాదు మేరకు ఇద్దరినీ అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.దాడి వెనక యాసీన్ ఖాన్ హస్తం ఉందని గుర్తించిన ఇమ్రాన్ ఖాన్ యాసిన్ ను ఎలాగైనా హత్య చేయాలని బార్కాస్ లో ఉండే సుపారి గ్యాంగ్ సైఫ్,శ్రీరామ్, షాబాజ్, షోయబ్,బావజీర్,లను ఆశ్రయించాడు.హత్య చేసేందుకు తొమ్మిది లక్షలు ఇస్తానని ఒప్పందం కుదుర్చుకొని ముందుగా నాలుగు కత్తులు,వ్యాపారి ఫోటో రూ.60 వేలు అడ్వాన్స్ గా ఇచ్చాడు.మిగతా డబ్బులు పని పూర్తయ్యాక ఇస్తానని ఒప్పందం కుదుర్చుకున్నాడు.ఈ గ్యాంగ్ లో ఫలక్ నుమా పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా పనిచేస్తున్న నేనావత్ శ్రీరామ్ కూడా ఉన్నాడు.ఈనెల 22న యాసీన్ ఖాన్ వట్టపల్లిలోని నైస్ హెూటల్ కు వస్తాడని తెలుసుకొని రాత్రి 7:30 గంటల ప్రాంతంలో హత్య చేసేందుకు రెక్కీ నిర్వహించారు. సుఫారి గ్యాంగ్ పథకాన్ని ముందుగానే పసిగట్టిన పోలీసులు గ్యాంగ్ ను పట్టుకునేందుకు ప్రయత్నించగా పోలీసులను చూసి గ్యాంగ్ పారిపోయింది. పారిపోతున్న గ్యాంగ్ ను పోలీసులు వెంబడించి ఇద్దరిని అరెస్ట్ చేశారు. గ్యాంగ్ లోని మహమ్మద్ సైఫ్ (21),నేనావత్ శ్రీరామ్ (35)లతో పాటు సుపారికి ప్రధాన సూత్రధారి ఇమ్రాన్ ఖాన్ ను అతని ఇంటి వద్ద అరెస్ట్ చేశారు.రెండు కత్తులు,మూడు మొబైల్ ఫోన్లు,మూడు ద్విచక్ర వాహనాలు,పదివేల నగదును స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించారు.పరారీలో ఉన్న మిగతా ముగ్గురు సభ్యులను పట్టుకునేందుకు టీంను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

## ఘనంగా పట్నం మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం) శాసనమండలి సభ్యుడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం బంజారాహిల్స్ లోని వారి నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు ఇంచార్జ్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మహేందర్ రెడ్డి కి పూల బోకే ఇచ్చి, శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని, పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, పార్టీ కార్యకర్తల అభివృద్ధి కోసం కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వర్ రావు, లక్ష్మయ్య, పుష్ప రెడ్డి, విటల్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, అస్లాం, అరుణ్ గౌడ్, సాయి తులసి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మబండ హిందు స్మశానవాటికలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి


### ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ హిందు స్మశానవాటిక లో రూ. 50 లక్షల నిధులతో నిర్మిస్తున్న బర్నింగ్ ఫ్లాట్ ఫారం, టాయిలెట్ బ్లాక్ నిర్మాణ పనులను, రూ. 1 కోటి రూపాయల నిధులతో నిర్మిస్తున్న సిట్టింగ్ గ్యాలరీ, పూజగది, సెక్యూరిటి రూమ్, కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్‌ఎంసి అధికారులతో కలిసి గ్రేవీయర్డ్ లో పాదయాత్ర చేసి అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ హిందు స్మశానవాటికలో నిర్మిస్తున్న బర్నింగ్ ఫ్లాట్ ఫామ్, టాయిలెట్ బ్లాక్, సిట్టింగ్ గ్యాలరీ, పూజగది నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలియచేసారు. అదేవిధంగా వాచ్ మాన్ రూమ్స్, పూజగది నిర్మాణ పనులు కూడా త్వరలో పూర్తిచేస్తామని అన్నారు. అంతిమయాత్రలో కూడా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా స్మశానవాటికకు కావలిసిన అన్ని మౌలిక వసతులు చేకూర్చుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, జి.రవి, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, ముజీబ్, అగ్రవాసు, మహేష్, సిద్దయ్య, ఎ.ఇ శ్రావణి, వర్క్ ఇన్స్పెక్టర్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే నాయకుడు పట్నం మహేందర్ రెడ్డి

### ఘనంగా పట్నం మహేందర్ రెడ్డి వేడుకలు
### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శేరి సతీష్ రెడ్డి



కూకట్‌పల్లి, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, శాసనమండలి సభ్యుడు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మంగళవారం బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, అభిమానులు, అనుచరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కాంగ్రెస్ నాయకుడు శేరి సతీష్ రెడ్డి దేశాలు మిత్రమండలి ఆధ్వర్యంలో తన అనుచరులతో కలిసి మహేందర్ రెడ్డిని కలసి శుభాకాంక్షలు తెలిపారు. పూలబోకే అందించి, శాలువాతో ఘన సన్మానం చేశారు. అనంతరం మాట్లాడిన సతీష్ రెడ్డి, మహేందర్ రెడ్డి పార్టీ బలోపేతానికి కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం, పార్టీ కార్యకర్తల అభివృద్ధి కోసం ఆయన నిరంతరం కృషి చేస్తారని అభిప్రాయపడ్డారు. పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజా సేవలో మరింత చురుకుగా వ్యవహరించాలని మహేందర్ రెడ్డి పట్ల ఆకాంక్ష వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల జస్వంత్ రావు, భీమ్రావు, కంటెస్టూడి ఎమ్మెల్యే సంజీవరావు, మేకల మైకల్, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివ గౌడ్, అబ్దుల్ బాకీ, మస్తాన్ రెడ్డి, డివిజన అధ్యక్షులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, ఏఎంసీ డైరెక్టర్ పనింద్ర కుమార్, రాజేష్ గౌడ్, క్రిస్టఫర్, జున్ను పాషా, భాష, అశోక్ ముదిరాజ్, పొదుగు అప్పారావు, కొమ్ము బాబు, మనోజ్, మహిళా నాయకురాలు వనజ, యమునా, వాణి, అభిమానులు పాల్గొని నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



## కల్యాణి నగర్ వరద ముంపు ప్రాంతాలలో పర్యటించిన జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్

### ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చొరవ
### కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి

కూకట్ పల్లి, సెప్టెంబర్ 23 (నమస్తే ఉదయం) కళ్యాణినగర్ కాలనీకి వరద నీటి ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనడం జరిగిందని, ఈ నేపథ్యంలోనే జిహెచ్ఎంసి, హైడ్రా అధికార యంత్రాంగం అతి త్వరలో రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికన పనులను ప్రారంభించడం జరుగుతుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. మంగళవారం కూకట్ పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డితో కలిసి ఇంజనీరింగ్ అధికారులతో కళ్యాణినగర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కళ్యాణినగర్ ను అనుకుని ఉన్న జీడిమెట్ల పెద్ద నాలా ప్రవాహాన్ని పరిశీలించారు. స్థానికులు వర్షం వచ్చినప్పుడు వరద నీటితో కాలనీ ముంపునకు గురయ్యే తీరును జోనల్ కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ కళ్యాణినగర్ కాలనీ ముంపు సమస్యను గతంలో పరిశీలించడం జరిగిందని, ఆనాడే స్థానిక ప్రజల సమస్యలను పరిష్కారానికి నడుం బిగించి అప్పుడే జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు ఫోన్ చేసి చెప్పడం జరిగిందని, నాలా కు మధ్యలో ఒక బ్రిడ్జిని నిర్మించేందుకు ఇంజనీరింగ్ అధికారులతో ప్రతిపాదనలు పంపాలని ఆదేశించడం జరిగిందని గుర్తుచేశారు. బండి రమేష్ ఆదేశాల మేరకే ఈ రోజు కళ్యాణినగర్ కాలనీలో కూకట్ పల్లి జోనల్ కమిషనర్ పర్యటించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కల్యాణి నగర్ అసోసియేషన్ సభ్యులు, బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్, మైనారిటీ నాయకుడు ముక్తార్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

**ఆ రాత్రి కార్పొరేటర్ ఎక్కడికి వెళ్ళాడు..!?**

స్థానిక బాలానగర్ కార్పొరేటర్ అసమర్థత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. వరుసగా కురుస్తున్న వర్షాలకు కళ్యాణినగర్ వరదల్లో ముంపుకు గురైతే అర్ధరాత్రి కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన కష్ట సుఖాల్లో ఉండాలనే ఒక మంచి ఉద్దేశంతో ఆ రోజు అర్ధరాత్రి అనకుండా వెళ్ళి నీళ్లలో దిగి ప్రజలకు ధైర్యం చెప్పడం జరిగిందన్నారు. ఆ రాత్రి కార్పొరేటర్ ఎక్కడకు పోయాడు.? రాత్రి సమయంలో వరద నీటిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, బాధలు పడుతున్న ప్రజల కష్టాలు తెలుసుకోలేని కార్పొరేటర్ ఉండి ఎందుకు ?లేక ఎందుకు.? ప్రజల కష్టాలు పట్టించుకొని కార్పొరేటర్ ఉండి దండగ.!


ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులు

## ఎండీఎంఏ డ్రగ్‌తో పాటు ఎండు గంజాయిని తరలిస్తున్న ముగ్గురు అరెస్ట్

బుద్వేల్, సెప్టెంబరు 23 (నమస్తే ఉదయం) : బండ్లగూడ నుంచి రాజేంద్రనగర్ దారిలో ఎం డిఎంఎ డ్రగ్ తో పాటు ఎండు గంజాయిని తరలిస్తున్న ముగ్గురిని బుద్వేల్ శ్మశానవాటిక సమీపంలో ఎక్సైస్ స్టేట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం అరెస్ట్ చేశారు. వివరాలు ఈ విదంగా ఉన్నాయి... యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ హనుమాన్ వాడ కు చెందిన ఎండీ అన్వర్, నాగర్ కర్నూల్ అచ్చంపేట్ వినాయకనగర్ కు చెం దిన ఎం ఎ వాసీమ్ . నాగర్ కర్నూల్ అమ్రాబాద్ ప్రాంతానికి చెందిన మజహార్ ఆలీ లు ద్విచక్ర వాహనంపై 6.6 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్, 15 కిలోల ఎండు గంజాయి ని తరలిస్తున్నారు. వారు బండ్లగూడ నుంచి రాజేంద్రనగర్ వైపు వెళుతుండగా, ముందుగా వచ్చిన సమాచారం మేరకు బుద్వేల్ శ్మశానవాటిక వద్ద ఎక్సైజ్ స్టేట్ టాస్క్ ఫోర్స్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. వారి నుంచి మత్తు మందుతో పాటు మూడు మొబైల్ ఫోన్లు, స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ కోసం శంషాబాద్ ఎక్సైజ్ పోలీసులకు కేసును అప్పగించారు


వనస్థలిపురంలో కుంగిన పైప్ లైన్ ను పరిశీలిస్తున్న జలమండలి ఎండి అశోక్ రెడ్డి

## సీవర్ ట్రంక్ మెయిన్ మరమ్మతులను పరిశీలించిన జలమండలి ఎండీ అశోక్ రెడ్డి

### వనస్థలిపురంలో యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టిన అధికారులు

వనస్థలి పురం, సెప్టెంబర్ 23(నమస్తే ఉదయం) వనస్థలిపురం ఓల్డ్ బాంబే-విజయవాడ హైవే వద్ద ధ్వంసం అయినా 900 ఎంఎం డయా ఆర్ సీసీ సీవర్ ట్రంక్ మెయిన్ పైప్ లైన్ అత్యవసర మరమ్మతుల పనులను జలమండలి ఎండీ అశోక్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.అక్కడ జరుగుతున్న పనుల పురోగతిని అధికారులతో చర్చించారు. జలమండలి చేపట్టే మరమ్మతులు పైపు లైన్ విస్తరణ పనులు పూర్తయిన వెంటనే.. రోడ్డు మరమ్మతు పనులు నిర్వహించాలని ఆదేశించారు.సోమవారం సీవర్ లైన్‌పై సుమారు 20 అడుగుల లోతులో కుంగిపోవడంతో వెంటనే స్పందించిన జలమండలి అధికారులు మరమ్మతు పనులు పనులను ప్రారంభించారు. ఈ భారీ సీవర్ ట్రంక్ మెయిన్ దాదాపు 25 సంవత్సరాల క్రితం జీహెచ్ఎంసీ నిర్మించింది. అనంతరం 2021లో ఈ ప్రాంత సీవరేజ్ నిర్వహణ జలమండలికి అప్పగించారు.ఈ సీవర్ లైన్ దెబ్బతినడంతో, గాంధీనగర్, స్నేహమయినగర్, పివిఆర్ కాలనీ, పద్మావతి కాలనీ, వీరాంజనేయ కాలనీ, సామా నగర్, శారదా నగర్, శాంతినగర్, తెలంగాణ పద్మావతి కాలనీల పరిధిలోని సుమారు 5 కిమీ మేర అప్‌స్ట్రీమ్ సీవర్ లైన్‌లో చొకేజీ ఏర్పడి, స్థానిక చెరువులు పొంగిపోవడం, మురుగునీటి సమస్య తలెత్తింది. ఈ సందర్భంగా ఎండీ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అలాగే రహదారిలో పూడుకుపోయిన ట్రంక్ మెయిన్ సంబందించిన మాన్‌హెూల్లను గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. భవిష్యత్ లో ఇలాంటి సమస్యలు తలెతే అవకాశం ఉండే ప్రాంతాలను గుర్తించి ఇలాంటి సంఘటనలు నివారించాలని సూచించారు. అదే విధంగా, గుర్రంగూడ రిజర్వ్ ఫారెస్ట్ హైవే క్రాసింగ్ వద్ద మురుగు సమస్యను ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. సాగర్ కాంప్లెక్స్ వద్ద త్రిమలానగర్, శ్రీశ్రీ హెూమ్స్, మధురా నగర్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి వచ్చే మురుగు నీరు కలిసిపోవడంతో వర్షాకాలంలో స్తానికంగా మురుగు సమస్యలు ఏర్పడుతున్నాయి. ఈ పరిస్థితిని నివారించేందుకు, వర్షపు నీరు సీవరేజ్‌లో కలిసిపోకుండా గ్యాప్ వర్క్ తక్షణమే చేపట్టాలని ఎండీ అధికారులను ఆదేశించారు. అలాగే ఓఅండ్ఎం, ఎస్టీపీ, ప్రాజెక్టు అధికారులు అందరూ సమన్వయంతో సీవరేజ్ నేరుగా మూసీలో చేరకుండా స్థానిక ఎస్టీపీ కి మళ్లించి, శుద్ధి చేసేలాగా పైప్ లైన్ ల ప్రణాళికలు రూపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి సీజీఎం నాగేందర్, జిఎంలు బలరామరాజు, మహేందర్ నాయక్ ఇతర అధికారులు పాల్గొన్నారు.


పైప్ లైన్ ప్లాన్‌ను పరిశీలిస్తున్న జలమండలి ఎండి

## మహిళ హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్




రాజేంద్రనగర్,సెప్టెంబర్23(నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ కిస్మత్ పూర్ బ్రిడ్జి క్రింద దారుణ హత్యకు గురైన మహిళ కేసులో ముగ్గురు నిందితులను రాజేంద్రనగర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.మంగళవారం నిందితుల వివరాలను రాజేంద్రనగర్ సిఐ క్యాస్ట్రోరెడ్డి వెల్లడించారు.ఈనెల 16న గుర్తు తెలియని మహిళ (32)శవం కిస్మత్ పూర్ బ్రిడ్జి కింద లభ్యమయింది. ఆ మహిళ మల్లేపల్లి ప్రాంతానికి చెందినదిగా గుర్తించామని తెలిపారు.రాజేంద్రనగర్ హైదర్ గూడ వద్ద కల్లు తాగి స్పృహ కోల్పోయిన మహిళను ముందు లంగర్ హౌస్ కు చెందిన దుర్గారెడ్డి (32) బలవంతంగా ఆటోలో కిడ్నాప్ చేసి శాతంరాయి దగ్గరలోని కేఎల్ సీసీ సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో ఆమెపై దాడి చేసి అత్యాచారం చేశాడు.అనంతరం ఆరాంఘర్ పిల్లర్ నెంబర్ 306 వద్ద ఆమహిళను వదిలి వెళ్ళిపోయాడు.ఆ తర్వాత టోలిచౌకి చెందిన దస్తగిరి ఖాన్ (26),మహమ్మద్ ఇమ్రాన్(25) తమ ఆటోలో బలవంతంగా ఎక్కించుకొని కిస్మాత్ పూర్ వంతెన కింద నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి ఆమెపై సామూహిక అత్యాచారం చేసి హత్య చేశారు. మహిళ మృతదేహాన్ని పొదల్లోకి పడేసి పారిపోయారు.ఐదు రోజులు శ్రమించి సీసీ ఫుటేజీల ఆధారంగా నిందితులను గుర్తించి విచా రణ జరపడంతో వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. దీంతో నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.మహిళ హత్య కేసును చేదించిన రాజేంద్రనగర్ పోలీసులు, ఎస్ఓటీ పోలీసులను రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ అభినందించారు.నిందితుల నుంచి రెండు ఆటోలు, 4 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## జన చైతన్య ఫేజ్-2లో కూరగాయల దుకాణాలు వద్దు : కాలనీ అసోసియేషన్

బుద్వేల్, సెప్టెంబరు 23 (నమస్తే ఉదయం): జన చైతన్య ఫేజ్-2 లో ఎలాంటి కూరగాయల మార్కెట్ అవసరం లేదని కాలనీ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. మంగళవారం కాలనీలో కూరగాయల మార్కెట్ ను పెడుతుంటే అడ్డుకుంటున్నారని, పది సంవత్సరాలుగా తాము జన చైతన్య ఫేజ్ - 2లో కూరగాయల మార్కెట్ పెడుతున్నామని చెబుతు పత్రికలకు తప్పుడు సమాచారం ఇచ్చారని వాపోయారు. మా కాలనీ ఏర్పడి నాలుగు సంవత్సరాలు అవుతుందని, కూరగాయల దుకాణాల వల్ల కాలనీ ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని అందుకే వద్దని చెప్పి పోలీస్, జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదులు చేశామన్నారు. కావాలని కొందరు తమ కాలనీ సభ్యులపై తప్పుడు సమాచారం ఇచ్చారన్నారు. కూరగాయల మార్కెట్ వల్ల కాలనీలో మహిళలను వేదించడం, రాకపోకలకు ఇబ్బందులు కలిగించడం జరుగుతుందని వాపోయారు. కాలనీలో కాకుండ ఇతర ప్రాంతంలో కూరగాయల దుకాణం పెటుకోవాలని సూచించామని, అయి నా కావాలని తాము రాకపోకలు సాగించే ప్రాంతంలోనే కూరగాయల దుకాణాలను పెడుతామని కొందరు ఉద్దేశ్యపూర్వకుగా చేస్తున్నారని వాపోయారు.

## ఈ నెల 24 నుంచి 27 వరకు వ్యవసాయ, ఉద్యాన యూజీ కోర్సులకు ప్రత్యేక కోటా కౌన్సిలింగ్

బుద్వేల్, సెప్టెంబరు 23 (నమస్తే ఉదయం): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిధిలోని వివిధ అం డర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో ప్రవేశాల కోసం ఈ నెల 24 నుంచి 27 వరకు ప్రత్యేక కోటా సంయ క్త కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ జీఈసీహెచ్ విద్యాసాగర్ ఓ ప్రకటనలో తెలిపారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ప్రతి రోజు ఉ దయం 10 గంటలకు ఈ ప్రత్యేక కోటా కౌన్సిలింగ్ జరుగుతుం చన్నారు. ఈ కౌన్సిలింగ్ కు సంబందించిన పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయ వెబ్ సైట్ www.pjtau.edu.inని సందర్శించవచ్చని డాక్టర్ విద్యాసాగర్ తెలిపారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of VANITHA Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: M.DAMODHAR REDDY. "RNI. Title- Code: TELTEL/2023/87699**. Cell: 9492148733